నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
18 మే 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల


8 లో...

**స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను పరిశీలించిన బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ**


4 లో...

## ఓటమి భయంతోనే తెదేపా కార్యకర్తలపై దాడులు



## మీ సమిష్టి కృషి మరువలేనిది

### ఒంగోలు గడ్డపై టిడిపి జెండా ఖాయం

### క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల్లో చూపించిన మీ సమిష్టి కృషి మరువలేనిదని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జిలతో సమావేశం అయ్యారు. ఒంగోలు నియోజకవర్గంలో పోలింగ్ జరిగిన తీరు గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతీ డివిజన్‌లో ఓటింగ్ ఎలా నమోదు అయ్యింది, టిడిపికి అనుకూలత ఓట్లు ఎన్ని, అనే పలు అంశాలపై చర్చించారు. అందరూ సమిష్టి కృషి చేయడం వలనే త్వరలో ఒంగోలులో భారీ మెజార్టీతో గెలవబోతున్నట్లు దామచర్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నేతలు కామేపల్లి శ్రీను, కఫిల్ భాష, కొటారి నాగేశ్వరరావు, మదన్, తదితరులు ఉన్నారు.


8 లో...

## ఓటింగ్ మిషన్లకు పటిష్ట భద్రత కల్పించాలి

**ప్రతి రోజు స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్**


# వైకుంఠ సమారాధన

మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం,
మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో
అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిమాకు ఆదర్శంగా నిలిచిన
మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులు
ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్ధిస్తూ...

మీ...
శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా పాండురంగారావు
శిద్దా నాగేశ్వరరావు, శిద్దా రాఘవరావు, రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు
బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా వెంకటేశ్వరరావు
శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యప్రకాశరావు
శిద్దా వెంకట హనుమంతరావు, శిద్దా సుధాకర్

**శ్రీ వాసవి గ్రానైట్స్ - చీమకుర్తి**



కీ॥శే॥ బొమ్మిశెట్టి వెంకట సుబ్బారావు గారు
జననం : 26-09-1969 మరణం : 08-05-2024

వైకుంఠ సమారాధన : తేది : 18-05-2024 శనివారం ఒంగోలు, ఏనుగుచెట్టు దగ్గర, కొణిజేటి గుప్తాస్ అపార్ట్‌మెంట్ నందు జరుగును.కావున తెలిజేయడమైనది.

# ఆలయ భూములకు పెరిగిన కౌలు వేలం

## శింగరకొండ, వెంకటాపురంలో బహిరంగ వేలం



అద్దంకి, మేజర్ న్యూస్: దేవాదాయశాఖ అధీనంలోని భూములకు శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలంలో కౌలు ధర పెరిగింది. మండలంలోని వెంకటాపురం శ్రీ సీతారామ స్వామి దేవస్థానానికి సంబంధించిన శ్రీరామయ్యకుంట తోపాటు శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూములకు కౌలు వేలంనిర్వహించారు.గ్రూపు ఆలయాల కార్యనిర్వహణాధికారులు ఎస్.కోటిరెడ్డి, యు. శ్రీనివాసరావులు నేతృత్వం వహించారు. ముందుగా గ్రామాల్లో దండోరా వేయించిన అనంతరం బహిరంగ వేలం నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అధీనం లోని మొత్తం 24.50 ఎకరాల భూమికి బహిరంగ వేలంనిర్వహించారు. ధరావత్తు చెల్లించిన రైతులు వేలంలో పాల్గొన్నారు. ఈ భూములకు మూడేళ్ల క్రితం జరిపిన బహిరంగ వేలంలో 4.79 లక్షలు సమకూరాయి. శుక్రవారం జరిపిన వేలంలో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 5.49 లక్షలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. దీంతో గతం కంటే ఈసారి 70వేలు ఆదాయం అదనంగా సమకూరింది. కాగా ఈ ఆలయానికి సంబందించి కొత్తరెడ్డిపాలెం సమీపంలోని 28.24 ఎకరాలకు బహిరంగ వేలం నిర్వహించగా రైతుల్లో ఆసక్తి లేకుండా పోవడంతో ఆయా భూముల కౌలు వేలం రద్దు చేస్తున్నట్లు ఈఓ ఎస్.కోటిరెడ్డి ప్రకటించారు. అద్దంకి మండలం వెంకటాపురంలోని శ్రీరామయ్య కుంట 25.96 ఎకరాల భూమికి శుక్రవారం కౌలు వేలం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ బహిరంగ వేలంలో తొలుత 12.96 ఎకరాలకు జరిపిన వేలంలో అత్యధికంగా 2.25 లక్షలకు పాడుకున్నారు. గతంలో ఈభూముల కౌలు వేలంలో 1.54 లక్షలు మాత్రమే సమకూరాయి.. దీంతో గతం కంటే ఈ సారి రూ. 71వేలు పెరిగింది.శ్రీ సీతారామస్వామి దేవస్థానానికి సంబందించి మొత్తం 13 ఎకరాలకు గతంలో 1.40 లక్షలు కౌలు ధర పలకగా ఈసారి జరిపిన కౌలు వేలంలో 1,66 లక్షలకు పెరిగింది. దీంతో అదనంగా 66 వేలు సమకూరినట్లయింది.

## వైభవంగా బ్రహ్మం గారి ఆరాధన వేడుకలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: శ్రీ గోవిందా మంబా సమేత శ్రీ పోతులూరి వీర బ్రాహ్మహేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవాలు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ముండ్లమూరు, పోలవరం, శంకర పురం, నూజిల్లా పల్లి, పసుపుగల్లు, ఊళ్ళగాలు ,పులిపాడు, ఈదర, బొప్పిడి వారి పాలెం, భీమవరం, మారెళ్ల, మక్కెన వారి పాలెం గ్రామాలలో ఆరాధన మహోత్సవంను భక్తులు భక్తి శ్రద్దల తో నిర్వహించారు. పోలవరం గ్రామంలో అర్చక స్వాములు సొలస శివయ్య శాస్త్రి, ఆయన శిష్య బృందం ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణ క్రతువును నిర్వహించారు. ఆయా గ్రామాలలో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమంను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆరాధన సందర్బంగా దేవాలయాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలకరించారు. దేవాలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు ఏర్పాటు చేశారు.

## అద్దంకిలో ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం

అద్దంకి, మేజర్ న్యూస్: శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 331 వ ఆరాధన మహోత్సవ కార్యక్రమం అద్దంకిలో శుక్రవారం ఘనంగా జరిగింది. కాకాని పాలెం లో గల బ్రహ్మంగారి దేవస్థానం వద్ద వేద



పండితులు బొప్పూడి కోటేశ్వరరావు, సత్తెనపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో స్వామివారికి దేవతామూర్తులకు పంచామృతాబిషేకం, గణపతి పూజ, పుణ్యాహవచన అఖండ జ్యోతి ప్రజ్వలన, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం12 గంటల నుండి 3500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చర్మన్ కన్నెబోయిన అనంతలక్ష్మి బాల



వీరయ్య, నాగులపాడు పిఎసిఎస్ చైర్మన్ మానికొండ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. దేవస్థాన కమిటీ నాయకులు కొండపల్లి బ్రహ్మానందం, చెన్నుపల్లి శ్రీనివాసచారి,ఉండవల్లి కృష్ణారావు, వెంకట సుబ్బారావు, ఉలవలపూడి రవికుమార్, ఏలూరు వీర బ్రహ్మాచారి, చింతలపూడి వీరయ్య, జాగర్లమూడి శ్రీనివాసరావు, ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహించారు.అద్దంకి మున్సిపల్ వైస్ చర్మన్ కన్నబోయిన బాల వీరయ్య అనంతలక్ష్మి. నాగులపాడు పిఎసిఎస్ చైర్మన్ మానికొండ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

## రానున్నది రామరాజ్యం

### - టిడిపి కూటమిదే విజయం

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు

పామూరు, మేజర్‌న్యూస్: ఓటర్లలో చైతన్యం వెల్లు వెత్తిందని రానున్నది రామరాజ్యం టిడిపి కూటమిదే విజయం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు అన్నారు. నారా చంద్రబాబు నాయుడును



ముఖ్యమంత్రిగా చూడాలని కనిగిరి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిలను గెలిపించడం కోసం అహర్నిశలు శ్రమించిన టిడిపి, జనసేన, బిజెపి నేతలు తెలుగు మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్ధన రావు మాట్లాడుతూ 57 రోజులుగా అలు పెరగకుండా పనిచేసి కూటమి విజయం కోసం పడిన శ్రమకు ఫలితం త్వరలోనే రానుందన్నారు. గత ఐదేళ్లుగా రాక్షస పాలనలో జనం నలిగిపోయారన్నారు. 13వ తేదీన జరిగిన ఎన్నికలలో ప్రజలు ప్రత్యేకమైన తీర్పుతో కూటమికి పట్టం కట్టారన్నారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అరాచకాలు అక్రమ అరెస్టులు వ్యతిరేకంగా సొంత ఖర్చులతో దేశ విదేశాల నుంచి ఓటర్లు భారీగా తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంపై వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. జూన్ 4వ తేదీ ఏపీలో పండుగ వాతావరణం నెలకొంటుంది అన్నారు.

## వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక గ్రామంలో శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానం ఆవరణలో ప్రత్యేక అలంకరణ చేసిన కళ్యాణమండపం నందు పీఠంపై పట్టువస్త్రాలు పూలమాలలతో



అలంకరణ చేసిన శ్రీసీతారామలక్ష్మణ స్వామివార్లను ప్రతిష్ఠించి అనంతరం ఉభయదాతలచే మేళతాళాలు మంత్రోచ్ఛరణల మధ్య వేదపండితులు వైభవంగా సీతారాముల కళ్యాణం జరిపించారు. అనంతరం స్వామివారికి మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవస్థానం వారి అధ్వర్యంలో భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. సీతారామ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొన్నది. కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, పలువురు గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఉపేక్షించం



పొదిలి, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవార్డుని సంఘటన జరిగినా ఉపేక్షించేది లేదని ఎస్ ఐ జి కోటయ్య హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు, ఏలూరు సల్లూరు గ్రామాల్లో ఆయన సందర్శించి ప్రజలకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.జనరల్ ఎలక్షన్స్ ప్రక్రియ జరిగిన అనంతరం కౌంటింగ్ ముందు గ్రామాలలో ఏదైనా సంఘటన జరిగే అవకాశం ఉందేమో అని నిశితంగా పరిశీలించారు.కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఏదైనా సంఘటనలు జరిగే అవకాశం ఉంటే ముందుగా పోలీస్ శాఖకు తెలియజేయాలని కోరారు.

## పారిశుద్ధ్య పనుల పరిశీలన: కమిషనర్



పొదిలి ,మేజర్ న్యూస్ :స్థానిక విశ్వనాథపురం లోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో శుక్రవారం పారిశుద్ధ్య కార్యక్రమాలను నగర పంచాయతీ కార్మికులు చేపట్టారు. ఆయా పనులను నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. అక్కడి వాకర్స్ తో స్వయంగా మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. నారు పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వద్ద నుండి వాకింగ్ ట్రాక్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డిని పలువురు వాకర్సు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మేస్త్రి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# కరువు, మిచాంగ్ తుఫాను బాధిత రైతులను వెంటనే ఆదుకోవాలి



**ఖరీఫ్ సాగుకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీలు, సబ్సిడీ విత్తనాలు విడుదల చేయాలి**

**రానున్నది ఇండియా కూటమి ప్రభుత్వమే**

**ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత ఏడాది వచ్చిన కరువు, మిచాంగ్ తుఫాను తో నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకునేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీవి ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడాది కరీఫ్ లో రైతాంగానికి జరిగిన నష్టాన్ని ఇప్పటివరకు ప్రభుత్వాలు రైతన్నకి విడుదల చేయకపోవడం దారుణం అన్నారు. జగన్ ప్రభుత్వం అయితే ఏకంగా ఎన్నికల రెండు రోజులు ముందు రైతుల అకౌంట్లోకి విడుదల చేసి రాజకీయంగా లబ్ధిపొందాలని చూసిందన్నారు. అయితే దీనిని గుర్తించిన ఎన్నికల కమిషన్ ఎన్నికలు అయిపోయిన వెంటనే విడుదల చేయాలని సూచించింది అన్నారు. ఎన్నికల జరిగి నాలుగు రోజులు కావస్తున్న ఇప్పటివరకు రైతుల అకౌంట్లోకి నగదు జమ కాలేదని ధ్వజమెత్తారు. గతంలో రాయలసీమ జిల్లాకు చెందిన 58 వేల మంది రైతులు మూడు లక్షల 68వేల హెక్టర్‌లలో సాగుచేసిన పంటలు నష్టపోయారు అన్నారు. మిచ్చాంగ్ తుఫాన్‌తో ఆరు లక్షల 95 వేల మంది రైతులు 5,68 వేల హెక్టార్లలో సాగు చేసిన పంటను కోల్పోయారు అన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దత్తత ఇచ్చే దిశగా మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చింది అన్నారు. అయితే బిజెపి పాలన కారణంగా దేశవ్యాప్తంగా 1,50,000 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు ఎక్కడ ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. దీంతో రైతాంగం ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో దేశ వ్యాపితంగా ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు ఇచ్చాయన్నారు. ఇప్పటివరకు జరిగిన ఓటింగ్ సరళి గమనిస్తే రానున్నది ఇండియా కూటమి ప్రభుత్వమే అని అర్థమవుతుందన్నారు. ఎన్నికల అనంతరం రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు మేరకు పంటలకు గిట్టుబాటు ధరలు చట్టబద్ధత ఇవ్వాలని, అలాగే రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేయాలని అందుకు రానున్న ప్రభుత్వాలు సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ రైతాంగ పోరాటాలు ఫలితంగా ప్రస్తుతం గుండ్లకమ్మ ప్రాజెక్టుకు కొట్టుకుపోయిన గేట్లను బిగిస్తున్నారన్నారు. అయితే ఇప్పటికే ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం శిధిలావస్థకు చేరిన 12 గేట్లకు వెంటనే మరమ్మత్తులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని, భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ వెంటనే విడుదల చేయాలని రానున్న ప్రభుత్వాలు అందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఏపీ రైతు సంఘం జిల్లా కె. వీరారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న ఉద్యానవన పంటలకు ప్రభుత్వ నీరు అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు పావులూరి అంజయ్య, పోలవరపు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అంతుపట్టని ఆలయ మిస్టరీ!!



అత్యంత అద్భుతమైన ఆ ఆలయాన్ని నిర్మించిన ఇద్దరు వ్యక్తులు అదే ఆలయంలో అంధులయ్యారు.. ఆ ఆలయంలో పై కప్పును మోసే ఒక స్తంభం వేలాడుతూ ఉంటుంది. ప్రపంచంలోనే అతి పెద్ద నాగ శిల కొలువైన ఆలయం అది.. వీటన్నింటికీ మించి కొన్ని శతాబ్దాలుగా అక్కడ కొన్ని రక్తపు మరకలు చెరగలేదు.. ఇలా ఎన్నో మిస్టరీలున్నాయి లేపాక్షి ఆలయంలో విజయనగర సామ్రాజ్య కాలంలో దక్షిణ భారత దేశంలో నిర్మితమైన అద్భుతమైన అలయాల్లో ఒకటి లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం. పదహారో శతాబ్దంలో అచ్యుతరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్న సమయంలో లేపాక్షి ఆలయం నిర్మితం అయినట్టుగా చరిత్ర చెబుతోంది. ఈ ఆలయ నిర్మాతలు వీరన్న విరుపన్నలు. వీరు నాడు విజయనగర సామ్రాజ్యంలో ఖజానా అధికారులుగా ఉండేవారని తెలుస్తోంది.

అత్యంత అద్భుతమైన ఆలయాన్ని నిర్మింపజేసి అదే సమయంలో అదే ఆలయంలో అంధులయ్యారు వీరన్న విరుపన్నలు. అలా ఎందుకు జరిగిందనే అంశం కన్నా ముందు..లేపాక్షి చరిత్రను మరికొంచెం తెలుసుకోవాలి. వాస్తవానికి లేపాక్షికి హైందవ పురాణాల్లోనే ప్రస్తావన ఉంది. అలాంటి పవిత్రమైన చోట ఆలయం వెలసింది. ఇక్కడ వెలసిన మహిమాన్విత వీరభద్రస్వామికి అద్భుత ఆలయాన్ని పదహారో శతాబ్దంలో నిర్మించారు. వీరభద్రుడు వెలిసిన కొండను అంతా ఒక ఆలయంగా చెక్కారు. అక్కడి రాతి శిలలను అద్భుత శిల్పాలుగా మలిచిన వైనం గురించి ఎంత చెప్పినా తక్కువే!

ప్రధాన ఆలయానికి మొత్తం డెబ్బై రాతి స్తంభాలుంటాయి. వాటన్నిటి మీదా అద్భుతమైన శిల్ప కళ కొలువై ఉంటుంది. ఆ డెబ్బై స్తంభాల్లో ఒక స్తంభం మరింత అద్భుతం. పై నుంచి వేలాడుతూ ఉండటమే దాని ప్రత్యేకత. భూమ్యాకర్షణ శక్తికి సవాల్ విసురుతున్నట్టుగా ఉంటుంది ఆ స్తంభం. సాధారణంగా రాతి నిర్మాణాల్లో పిల్లర్ లు పై భాగాన్ని మోస్తూ ఉంటాయి. అయితే అత్యంత ఆశ్చర్యకరంగా ఈ రాతి స్తంభాన్ని పై భాగం మోస్తూ ఉంటుంది అది కిందకు వేలాడుతూ ఉంటుంది.

ఇది సైన్స్‌కు అందని ఒక మిస్టరీగా నిలిచింది. మహిమాన్వితం అనిపించుకుంది. ఈ అద్భుతాన్ని పరిశోధించడానికి విదేశాల నుంచి కూడా అనేక మంది వచ్చి చూశారు. భారతదేశంలోనే అతి పెద్ద నాగశిల ఉన్న ఆలయం కూడా లేపాక్షి ఆలయమే. ఒక భారీ కొండరాయిని ఐదు తలల నాగదేవతగా మలిచిన వైనానికి జోహార్లు చెప్పవచ్చు. తరచి చూస్తే లేపాక్షి ఆలయంలో ఇలాంటి అద్భుతాలు ఎన్నో ఉన్నాయి. ప్రధాన ఆలయం లోపలి వైపున పై గోడలకు రామయణ - భారత గాథల వర్ణ చిత్రాలుంటాయి.

కొన్ని వందల యేళ్లు అయినా అవి ఇప్పటికీ అలాగే ఉండటం నాటి కళా నైపుణ్యాలను చాటుతుంది. ఈ కూడ్య చిత్రాలు ప్రపంచంలోని అద్భుతాల్లో ఒకటని చెప్పవచ్చు.

# వైభవంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు డిటిపల్లె గ్రామాల పరిధిలోగల శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో వీర బ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ విగ్రహాలకు ఇతర దేవతా మూర్తులకు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరణ చేసిన పీఠంపై వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ ఉత్సవమూర్తులకు అర్చకులు వేదమంత్రాల మధ్య వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించి తదుపరి మహానైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం ఉత్సవమూర్తులను వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముండ్లపాడు, డిటిపల్లె గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన వెలుగొండ స్వామి ధ్వజస్తంభం



కొనకణమిట్ల మేజర్‌న్యూస్: మండలంలోని గార్లదిన్నె గ్రామంలో శుక్రవారం ఉదయం ఏర్పడిన గాలి వానకి ఎంతో పవిత్ర ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో 16 సంవత్సరాలుగా ఉన్న ధ్వజస్తంభం నేలకొరిగింది. వెలుగొండ దేవస్థానం ఈవో ఈదర చంద్రకేశవరెడ్డి పరిశీలించారు ఆయన మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి తరువాత రెండో వెంకటేశ్వర స్వామి క్షేత్రంగా భక్తులు వెలుగొండను పూజిస్తారని అన్నారు.

# కొండారెడ్డి పల్లె బిసీ కాలనీలో దాహం కేకలు

**పోలింగ్ అనంతరం నిలిచిన ట్రాక్టర్ల నీటి సరఫరా**

**పట్టించుకోని నేతలు, ఆందోళనలో కాలనీవాసులు**

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కలుజువ్వలపాడు పంచాయతీలోని కొండారెడ్డి పల్లె బిసీ కాలనీలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. 13వ తేదీన జరిగిన ఎన్నికల అనంతరం నుండి అక్కడ ప్రజలకు మంచి నీటి కష్టాలు మొదలైయ్యాయి. ప్రతీ రోజు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే వారు. ఎన్నికల తర్వాత ట్యాంకర్ల సరఫరాను నిలిపివేశారు.

ఓట్ల కోసం ఎంతో ఆప్యాయంగా పలకరించిన నేతలు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి ట్రాక్టర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# ఓటమి భయంతోనే టిడిపి కార్యకర్తలపై దాడులు





- కార్యకర్తలు పోరాట పటిమ భేష్
- కార్యకర్తలకు టిడిపి అండగా ఉంటుంది - నూకసాని
- రాబోయేది కూటమి ప్రభుత్వమే
- బాధితులను పరామర్శించిన నూకసాని, నారపుశెట్టి

దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా నాయకులకు ఓటమి భయంతోనే టిడిపి కార్యకర్తలపై దాడులు చేశారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు ఈనెల 13న ఎన్నికల సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని బొట్లపాలెం గ్రామంలో వైసిపి మూకల దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తలను పరామర్శించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు పోరాట పటిమ అమోఘం అని, కార్యకర్తలకు పాదాభి వందనం అన్నారు. బాధితులు కుటుంబాలుకు టిడిపి అండగా ఉంటుందని అన్నారు. మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపా రావు మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి దే నని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరు మండల యంపిపి తానికొండ శ్రీనివాసరావు, శాగం కొండారెడ్డి, మేడగం వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అచ్చిరెడ్డి, సమరసింహారెడ్డి , వరగని పౌలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రను కలిసిన టిడిపి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పంచాయతీ సీనియర్ నాయకుడు అమడసానిబాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కనిగిరి క్యాంపు కార్యాలయంలో ఉగ్రను కలిసిన నాయకులు కోవిలంపాడులో టీడీపీ మెజారిటీ రావడానికి చేసిన కృషిని అదేవిధంగా మండలంలో మెజార్టీ వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ



గెలుపుకోసం కష్టపడిన ప్రతినాయకునికి కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు కనిగిరి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుస్తున్నామని రాష్ట్రంలో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అధికారం ఖాయమని తెలిపి తనవిజయం కోసం శ్రమించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.డాక్టర్ ఉగ్రను కలిసిన వారిలో అమడసాని బాలకేశవరెడ్డి, టి.హరికృష్ణ, నారాయణరావు, చినకేశవరెడ్డి, కాశీనాధ్, సూరి, బాలకాశయ్య, ఖాసింబాబు, మోహనరావు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఏపీ ఈఏపి సెట్ పరీక్ష

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మార్కాపూర్ కేంద్రంగా నిర్వహిస్తున్న ఏపీ ఈఏపీ సెట్ - 2024 పరీక్ష ప్రశాంతంగా నిర్వహింపబడుచున్నట్లు కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ తెలియజేశారు. గత రెండు రోజులుగా బైపీసీ స్ట్రీమ్ స్టూడెంట్స్ పరీక్ష రాస్తుండగా రేపటి నుండి ఎంపీసీ స్ట్రీమ్ స్టూడెంట్స్ ఎంట్రెన్స్ పరీక్షకు హాజరు కానున్నారు అని విశాల్ తెలిపారు.



**ఉచిత బస్ సౌకర్యం......**

దూర ప్రాంతాల నుండి విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ తెలియజేశారు. బేస్తవారిపేట, మర్కాపురం నుంచి వివిధ పరీక్షా కేంద్రాలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. విధ్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి వారు కోరారు. వివరాలకు బేస్తవారిపేట ప్రాంతం వారు(ఉదయం 7 గంటలకు) పుష్పాకుమార్ 7386626904 మరియు వెంకటేశ్వరరావు 8499982123, సంప్రదించాలి అని తెలియజేశారు. మార్కపురం టౌన్ నుంచి ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుంచి సెంటర్లకు బస్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది అని తెలిపారు. వివరాలకు ఎస్‌జిఐటి కళాశాల డీన్ డాక్టర్ ఎం.మస్తానయ్య:6300426683ని సంప్రదించవచ్చు అని వారు తెలిపారు.

## జూనియర్ ఇంటర్ తరగతులు ప్రారంభం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ ప్లస్ ఇంగ్లీష్ మీడియం నిర్వహణకు ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయని ఈ విద్యా సంవత్సరంలో జూనియర్ ఇంటర్ తరగతులు ప్రారంభమవుతున్నట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి తెలిపారు. శుక్రవారం హైస్కూల్ నందు విద్యా కమిటీ చైర్మన్ అయిల సుబ్బారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు



పాంప్లెట్‌ను ఆవిష్కరించారు. ఎంపీసీ, సీఈసీలో ఒక్కొక్క గ్రూపుకు 40 సీట్లు ఉంటాయన్నారు. ఇప్పటికే గ్రామాల వారీగా ఉపాధ్యాయులను క్యాంపెయిన్‌కు పంపడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను దూర ప్రాంతాల్లో కాకుండా, కొత్త పట్నంలోని హైస్కూల్ నందు ఎంపీసీ, సీఈసీ, కేజీబీవీ నందు బైపిసి గ్రూపులు నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎ.పి.టి.ఎఫ్ జిల్లా నూతన కౌన్సిల్ ఎన్నికలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ప్రధానో పాధ్యాయ సంఘ భవనం నందు శుక్రవారం జిల్లా అధ్యక్షులు కె.వి.జి.కీర్తి అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.అమ్మయ్య, ఐఫియా కౌన్సిలర్స్ ఎం.రాఘవ రావు, పి.వి. సుబ్బా రావు, ఎన్నికల అధికారి ఎ.సురేందర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి ఎ.వి.రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు తన సందేశంలో నేడు విద్యారంగాన్ని పరిరక్షించుకొని బలోపేతం చేసుకోవాలని, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. జిల్లా అధ్యక్షులు కె.వి.జి.కీర్తి తన సందేశంలో బాధ్యతలకు నిలబడి హక్కుల కోసం పోరాట పంథాలో పయనించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్ ఎ.పి.టి.ఎఫ్ ప్రభుత్వం ముందుంచిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తదుపరి జరిగిన జిల్లా ఎన్నికల యందు జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎ.అమ్మయ్య, జిల్లా అధ్యక్షులుగా బి.వెంకట రావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.అశోక్ కుమార్, సహాయ అధ్యక్షులుగా ఎన్.లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షులుగా పి.వి.ప్రభాకర రావు, కె.వెంకటేశ్వర్లు, యం.విశ్వ భారతి, టి.పాండురంగ స్వామి, అదనపు కార్యదర్శిగా ఎస్.హెచ్.కబీర్, కార్యదర్శులుగా బి.నాగార్జున విక్రమ్, జి.పాండు, ఎస్.శ్రీదేవి, కె.పెద్దన్న, యం.సురేష్ బాబు, ఎ.గురు లింగం, టి.వెంకటేశ్వర్లుబీ రాష్ట్ర కౌన్సిలర్స్‌గా బి.వెంకటరావు, బి.అశోక్ కుమార్, పి.వి.సుబ్బారావు, వై.శ్రీనివాసులు, కె.వి.జి.కీర్తిబీ ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పి.ఆంజనేయులు, ఎకడమిక్ కమిటీ కన్వీనర్‌గా సి.హెచ్.వి.చలపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎ.సురేందర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారిగా ఎ.వి.రావు వ్యవహరించారని జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పేద గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురం పరిధిలో గల అనాధ వృద్ధాశ్రమంలో పేద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ప్రతినెలా జరిగే విధంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు పేద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల సూర్య నర్సింగ్ హోమ్ వైద్యురాలు డాక్టర్ వై.గంగాదేవి (ప్రసూతి గర్భకోశ వైద్య నిపుణురాలు, సంతాన సాఫల్య స్పెషలిస్ట్) పాల్గొని గర్భిణీ స్త్రీలకు కొన్ని సలహాలు సూచనలు తెలియజేశారు. ప్రెగ్నెన్సీ సమయంలో చేయవలసిన చిన్న చిన్న వ్యాయామాలు, ప్రాణాయామం ధ్యానం అలవర్చుకోవడం మంచిదని, ప్రశాంత జీవనం, పాజిటివ్ ఆలోచన, ఒత్తిడికి దూరంగా ఉండటంతో పాటు బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఐరన్, కాల్షియం టాబ్లెట్లు ఎలా వాడాలో వివరించారు. తదుపరి పౌష్టికాహార పంపిణీ నిర్వహించారు.

పేద గర్భిణీలకు పౌష్టికాహార సేవలు అందిస్తున్న దాతలలో సభ్యులైన భూషం షణ్ముఖేశ్వరరావు అకాల మరణం చెందిన కారణంగా వారి గౌరవార్థం ఒక నిమిషం మౌనం పాటించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ కన్వీనర్ సత్రం మల్లేశ్వరరావు, అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వర రావు, సూర్య హాస్పిటల్ అధినేత బీరక రవికుమార్, వృద్ధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజహితుడు ఇక్కుర్తి లక్ష్మీనారాయణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సమాజ హితమే పరమావధిగా జీవించిన నిస్వార్ధ సేవాపరుడు ఈ ఎల్ నారాయణ. ఊరి బాగు గురించి, నలుగురి క్షేమం గురించి నిరంతరం తపించిన వ్యక్తి ఈ ఎల్. విజ్ఞాన సమితి ని ప్రారంభించి,సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేశారు. విశ్వ భారతి నెలకొల్పి బాలల బంగారు భవి ష్యత్తు కొరకు పాటుపడ్డారు. వినియోగదారుల హక్కుల పై పలువురికి అవగాహన కల్పించారు. ఫిలిం క్లబ్, ద్వారా అందరి మానసిక వికాసానికి దోహదపడ్డారు. ఈ ఎల్ నారాయణ 23వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె.బ్రహ్మయ్య, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయి బాబు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చీరాల గోవర్ధన్ రెడ్డి ని సన్మానించన తిరువీధుల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం వివేకానంద కాలనీలో మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్ రెడ్డి ని స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించిన యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్. ఈ సందర్భంగా తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ చీరాల గోవర్ధన్ రెడ్డి టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవిని అలంకరించిన తరువాత బాపట్ల నియోజకవర్గం పార్లమెంట్ లోని తెలుగుదేశం పార్టీ బలం పెరిగిందని, కొద్ది రోజుల లో రాబోయే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో అసెంబ్లీ అభ్యర్థులు, పార్లమెంట్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నారని జోస్యం చెప్పారు. ప్రముఖ న్యాయవాదులు భోగిరెడ్డి రమేష్ రెడ్డి, కళ్ళం హరినాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వేలుపుల వేంకటేశ్వర్లు, అక్కల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 331 వ ఆరాధన మహోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విశ్వబ్రాహ్మణ కాలనీలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 331 వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు. అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సున్నం సుబ్బారావు, కృష్ణాపురం బ్రహ్మాజీ, శ్రీరాం శర్మ, లక్ష్మాణాచారి ముప్పాల , చింతల జగన్ మోహన్ రావు, ముగంటి అనిల్ కుమార్, జిడుగు బాల కోటేశ్వరరావు తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అమ్మవారి జయంతి వేడుకలు





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉదయం గం 9 లకు పురవీధులలో ఊరేగింపుగా ఆర్యవైశ్య మహిళలు, కన్యలు తీసుకువచ్చిన బింది తీర్థంతో అమ్మవారి మూలవిరాట్ కు నవరసఫల సహిత పంచామృతాలతో సహస్ర కలశాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన పూజలను మద్దుల మహా వెంకటేశ్వరరావు - అనురాధ దంపతులునిర్వహించారు.అనంతరం అమ్మ వారికి అలంకరణ, కుంకుమార్చన దేవస్థాన కమిటీ సభ్యులు జరిపించారు.గం 11 లకు దేవస్థాన మహిళా కమిటీ సభ్యులచే శ్రీ వాసవి అమ్మవారికి సహస్రనామ పారాయణ కార్యక్రమం నిర్వహించారు.రాత్రి గం 7 లకు శ్రీ వాసవి అమ్మవారికి మహిళలచే సామూహిక మల్లెల పూజ ను ప్రధాన అర్చకులు జరిపించారు. అమ్మవారికి మల్లెపూలను చందులూరి శివప్రసాద్ - పద్మావతిదంపతులు సమర్పించారు.మంత్రపుష్పం జరిగిన అనంతరం,విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

### నేడు అమ్మవారి దివ్య రథోత్సవం

# కలెక్టరేట్ ఉద్యోగులకు వైద్య పరీక్షలు





బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ నాన్ కమ్యూనికేబుల్ డిసీ జెస్ ఆరోగ్య సేవలను సాధారణ డైరెక్టరేట్ ఆదేశానుసారం మే 17వ తేదీని ప్రపంచ హైపర్ టెన్షన్ డే గా పాటిస్తూ ప్రజ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు బాపట్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. జిల్లా కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మ్యాజిసరేట్ పి. రంజిత్ భాష, జాయింట్ కలెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, జిల్లా పి ఓ - ఎన్ సి డి డాక్టర్ ఎం సౌజన్య పర్యవేక్షణలో బాపట్ల జిల్లా కలెక్టరేట్లో పని చేసే ఉద్యోగుల ందరికీ బిపి పరీక్షలు, దానితోపాటు లిపి డ్ ప్రొఫైల్, సి బి పి( కంప్లీట్ బ్లడ్ పిక్చర్) రక్త పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో 130 మంది ఉద్యోగుల కు బీపీ పరీక్షలు 79 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఏరియా హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్లను బాపట్ల పట్ట ణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో పని చేయు వైద్యా ధికా రులు సిబ్బందిని కేటాయించడం జరిగింది. ఈ కార్యక్ర మం లో జిల్లా ఎఫ్డిపి నోడ ల్ ఆఫీసర్ డాక్టర్ బి బ్రహ్మం, జిల్లా మా స్ మీడియా అధికారి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడికి అండగా ఆదర్శ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కూలి పని చేసుకుంటూ గాయ పడి వైద్యశాలలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడు తున్న కార్మికుడి కుటుంబానికి ఫ్రెండ్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల పట్టణం పటేల్ నగర్ ప్రాంతంలో అద్దెకి నివాస ఉంటున్న వడ్రంగి కార్మికుడు మక్బూల్ భాష వడ్రంగి పని చేసే సమయంలో చెక్కలను మిషన్ తో కొస్తుండగా మిషన్ కాలుకు తెగడంతో గాయం అయిందన్నారు. గత నెల రోజులుగా ఏటువంటి పనిచేసుకోకుండా ఉండడంతో పాటు మరో నెలరోజుల పాటు విశ్రాంతి తీసుకోవలసిన నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాధితుడు కుటుంబానికి తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. బాధితుడు కుటుంబానికి పలువురు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని ఆయ న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ, సభ్యులు యాసం రాజా రమేష్, నరాలశెట్టి నాగరాజు, చామర్తి సుబ్బారావు, కొత్త మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద అప్రమత్తంగా విధులు నిర్వహించాలి: జిల్లా ఎన్నికల అధికారి





బాపట్ల మేజర్‌న్యూస్: ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ విధులు నిర్వ హించాలని సిబ్బందికి కలెక్టర్ పి రంజిత్ భాషా సూచిం చారు. శుక్రవారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎం లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటుచేసిన రిజిష్టరులో సంతకం చేసిన కలెక్టర్, జిల్లా ఎస్ పి వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా లోని అన్ని నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములను పరిశీలిం చారు. కౌంటింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతిని ధుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీ, బ్యారికేడ్ల ఏర్పాటు తదితర పనులను పరిశీలించారు. అడిషనల్ ఎస్ పి విఠలేశ్వర్, డి ఆర్ ఓ సత్తిబాబు, బాపట్ల ఆర్ డి ఓ రవీందర్, రేపల్లె ఆర్ డి ఓ హెలా షారోన్ తదితరులు ఉన్నారు.

## వర్షానికి రైతున్నలు హర్షం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గత మూ డు నెలలుగా వేసవి వడగాల్పుల తాకిడి కి ప్రజలు ఇంటి నుండి బయటకు రావా లంటే భయకంపితులయ్యారు. ఇటీవల రెండుసార్లుగా కురిసిన వర్షానికి వాతా వరణం ఒకేసారి చల్లబడడంతో భూము లు పదునెక్కి అడుగంటిన భూగర్భ జలా లు పైకి వచ్చాయి దీంతో అటు సేద్యం చెయ్యడానికి అనువుగా భూములు పదు నె క్కగా బండలు సైతం వేసవి తాకి డికి పగిలి భరణికార్తల్లో బోరు బావులు కింద పెసర, మినుము, జీలగా లాంటి పైర్ల సాగు చేసుకునేందుకు ఈ వర్షం ఎంతో మేలు చేకూర్చిందని మండల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో గృహాల్లోని బోరు బావులు నీరు అడుగంటిపోయి చుక్క నీరు కూడా బయటికి రాక ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించుకొని ప్రజలు నిత్య అవసరాల ను గడుపుకున్నారు. ఇటీవల కాలంలో రెండుసార్లు కురిసిన వర్షానికి వాతావ రణం చల్లబడి ప్రజలందరికీ మే లు జరగ డంతో పాటు బోరు బావుల్లో నీరు కూడా కొంతమేర భూ గర్భము నుం డి ఉపరి తలానికి పైకి ఊరడంతో ప్రజల ందరికీ మేలు చేకూరింది దీంతో ఈ వర్షం వల్ల రైతులకు సేద్యం చేసుకు నేందుకు గృహా ల్లో అడుగంటిన బోరుబా వుల్లో నీరు చేరి ఎంతో మేలు చేకూరింది. దీంతో మండల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ని వీరేపల్లి ఆదర్శ పాఠశాల నందు సిబిఎస్ఈకి సంబంధించిన పాఠ శాల ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం, ఇంచార్జ్ డిఇఓ ప్రసన్న లక్ష్మీ, ఎస్.పి.డి కార్యాలయం నుండి శారద, నెల్లూరు జిల్లా సాల్ట్ ప్రోగ్రాం ఇంచార్జ్ షకీల్,కందుకూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎం.వి.వి.ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులను ఆదర్శ పాఠశాల సీబీఎస్ఈ ఉపాధ్యా యులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ శిక్షణా తరగతుల్లో పొందిన నైపుణ్యా న్ని విద్యార్థులకు మెరుగైన శిక్షణకు ఉపయుక్తం కావాలని వారు తెలిపారు. సీబీఎస్ఈ బెస్ట్ లెర్నింగ్ ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ద్వారా మెరుగైన శిక్షణ పొంది మెరుగైన బోధన విద్యార్థులకు అందించాలని కోరారు. సీబీఎస్ఈ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమానికి వచ్చి శిక్షణ పొందాలని, ఈ శిక్షణ కార్యక్రమాలు ఏపీ మోడల్ స్కూల్ నందు 4 రోజులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ శిక్షణా కేంద్రానికి 256 మంది ఉపాధ్యాయులను కేటాయించా రని చెప్పారు. ఈ కార్యక్రమంలో కందు కూరు డివైఈఓ సిసి రవితేజ, నెల్లూరు సిసి ప్రవీణ్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరా వు, వెంకటేశ్వరరావు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన గురుపూజ మహోత్సవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చీమకుర్తిలో వేయించేసియున్న శ్రీ కామాక్షమ్మ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం యందు కలియుగ దైవం, కాలజ్ఞాన రచయిత అయిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 331వ ఆరాధన మహోత్సవం గురుపూజ అంగరంగ వైభవంగా జరిగింది. దేవస్థానం యందు ఉదయం నుండి స్వామివారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజ, భక్తులచే స్వామివారికి మూలమంత్ర పారాయణం, సంకీర్తనలు, భజనలు తదుపరి అన్నసంతర్పణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంకు స్వామివారి భక్తులు చీమకుర్తి మండల చుట్టుపక్కల గ్రామల నుండి, చీమకుర్తి నుండి సుమారుగా 500 మంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# 284 మంది పై కేసులు నమోదు, 255 మంది అరెస్ట్





బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎవరైనా ఘర్షణలకు పాల్పడినా, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించినా వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లాలో పోలింగ్ రోజున, తదనంతరం జరిగిన ఘర్షణల పై మొత్తం 284 మంది పై 36 కేసులు నమోదు చెయ్యడం జరిగిందని, వారిలో 255 మందిని అరెస్ట్ చేసి 41(ఏ)సీఆర్‌పీసీ నోటీసు జారీ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమైన వివిధ ఘటనల పై 24 మంది పై 13 కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. 24 మందిని అరెస్ట్ చెయ్యడం జరిగిందని, వారిలో 22 మందికి 41(ఏ)సీఆర్‌పీసీ నోటీసు జారీ చేసి, ఇద్దరిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన ఘటనలపై మరో 21 కేసులు నమోదు చేసి 42 మందిని అరెస్ట్ చేసి 41(ఏ)సీఆర్‌పీసీ నోటీసు జారీచేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటు చేసుకోకుండా సమస్యాత్మక గ్రామాలలో, ప్రాంతాలలో పోలీస్ పికెట్ లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆ ప్రాంతాలలో పోలీస్ అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణలకు పాల్పడితే తీసుకునే చట్టపరమైన చర్యలు గురించి, తదనంతర పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. జిల్లాలో పోలింగ్ రోజున, తదనంతరం రోజున ఘర్షణలకు పాల్పడిన వారి పై కేసులు నమోదు చెయ్యడం జరిగిందని, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికి 255 మందిని అరెస్ట్ చెయ్యడం జరిగిందన్నారు. ఘర్షణలకు పాల్పడిన వారికి సంబంధిత పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని సూచించడం జరిగిందన్నారు. ఘర్షణలకు పాల్పడడానికి అవకాశం ఉన్న వారిపై, చెడునడత కలిగిన వ్యక్తుల పై, రౌడీ షీటర్స్ పై నిఘావుంచామన్నారు. జిల్లాలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన, ఘర్షణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# శ్రీకృష్ణ యాదవ్ సత్రం అభివృద్ధికి కృషి



మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణ యాదవ్ అన్నదాన సత్రం వెలుగొండ క్షేత్రం కమిటీ సమావేశం శుక్రవారం పట్టణంలోని కమిటీ గౌరవ అధ్యక్షుడు సాధం వీరయ్య యాదవ్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సత్రం అభివృద్ధికి తీసుకోవల్సిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. నూతనంగా భోజనశాల, తారు రోడ్డు నుంచి కళా మందిరం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం గురించి, సత్రం ఆవరణలో సిమెంట్ కాంక్రీట్ తోటి బెడ్ వేయించడం, వంట రూమ్ నిర్మాణం, పేద యాదవులకు సహకారం అందించుట గురించి సమగ్రంగా చర్చించడం జరిగింది. అలాగే ప్రతి శనివారము సత్రం ఆవరణలో వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. త్వరలో కొనకనమిట్ల, తర్లపాడు, మార్కాపురం, పొదిలి, విజయవాడ ప్రాంతాల్లో పర్యటించి దాతల సహకారాన్ని స్వీకరించి పై కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. 1992వ సంవత్సరంలో ప్రారంభించిన వెలుగొండ యాదవ సత్రం కోశాధికారిగా 1993వ సంవత్సరం నుంచి పనిచేస్తూ ప్రధాన కార్యదర్శి హోదాలోనూ,15 సంవత్సరాల పాటు సత్ర కమిటీ అధ్యక్షుడుగా సేవలందించిన సాదం వీరయ్య యాదవ్‌ను కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవాధ్యక్షులు సాదం వీరయ్య యాదవ్, అధ్యక్షులు బోరి గొర్ల బాలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి మంగళ గుంట గుమ్మా రాజేంద్రప్రసాద్, కోశాధికారి పుడతరపు వెంకటేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు ఉప్పుటూరి కాశయ్య యాదవ్, సహాయ కార్యదర్శి నాగం ప్రసాద్ యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో ఒక మోస్తరు వర్షం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్ర ంలో వెలిగండ్లలో దాని చుట్టుపక్కల పరి సర గ్రామాలైన ఆర్లపురం, గన్నవరం, గో కులం, కంకణంపాడు, రామ గోపాల పు రం, మొగుళ్లూరు, నాగిరెడ్డిపల్లి, గ్రామా ల్లో శుక్రవారం ఉదయం సుమారు గంట పాటు వర్షం కురిసినది. ఈ వర్షం వల్ల పశుపోషకులకు గొర్రెల కాపరులకు ఎం తో మేలు జరిగినది. వాగు వంకల్లోకి నీరు పారి గుంతలు నిండినవి. ఈ వర్షం వల్ల ఒక్కసారి మండలం అంతా చల్లద నం ఏర్పడింది. పదునైన వర్షం కురిసింది.

# శాంతియుత వాతావరణానికి సహకరించండి: సీఐ





కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో ఎన్నికల ఫలితాలు ఎవరికీ అనుకూలంగా వచ్చిన ఇరు వర్గాలు శాంతియుత వాతావరణం నెలకొనే విధంగా ప్రవర్తిం చాలని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ దాసరి ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ మధుసూదన్ రావు అధ్యక్షత వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ దాసరి ప్రసాద్ మాట్లాడుతూ జూన్ నెలలో ఎన్నికల ఫలితాలు వెలువడనున్నందున కౌంటింగ్‌కు ముందు కానీ తర్వాత కానీ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామాల్లో ఎటువంటి అనవసర తగాదాలకు తావివ్వకుండా ఇరు పార్టీల నాయకులు నడుచుకోవాలని సూచించారు. ఒకవేళ తాము చెప్పిన సూచనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా గ్రామాల్లో గొడవలు సృష్టించిన స్వయంగా గొడవల్లో పాల్గొని ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇచ్చిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం రౌడీ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున రాజకీయ పార్టీల నాయకులందరూ గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనే విధంగా అందరూ సహకరించా లని పిలుపునిచ్చారు. అనంతరం సమీపంలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులు కూడా అవగాహన చేయడం జరిగింది. కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# మళ్లీ బాహుబలి అవంతికలా



కొన్నేళ్ల క్రితం 'బాహుబలి' రిలీజైంది. భారతీయ సినిమా దశ దిశను మార్చిన చిత్రమిది. ఇందులో మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా అవంతికగా నటించి మెప్పించింది. ఈ పాత్ర గురించి చాలా చర్చ సాగింది. ప్రభాస్ శివుడి పాత్ర అవంతికను అమితంగా ప్రేమిస్తుంది. తన ప్రేయసి కోసం చాలా సాహసాలు చేస్తాడు శివుడు. ఒక రొమాంటిక్ సాంగ్‌లో తనతో అద్భుతంగా రొమాన్స్ చేస్తాడు. అలాగే మంచు కొండల్లో భారీ పోరాట దృశ్యాల్లో, కొన్నిసార్లు బంధిపోట్ల గుంపులో వీరనారిగా కనిపిస్తుంది. కత్తి పోరాటాలు కూడా చేసింది తమన్నా. అయితే ఇంత చేసినా కానీ తమన్నా పాత్రకు సరైన గుర్తింపు రాలేదు. ఆ పాత్రను తీవ్రంగా విమర్శించారు. తమన్నా పాత్ర పరిమితంగానే ఉందని కొందరు క్రిటిక్స్ విమర్శించగా, ముంబైకి చెందిన ఒక ప్రముఖ క్రిటిక్.. తమన్నా పాత్ర రేకి గురైందని కూడా విమర్శిస్తూ కథనాలు రాయడం హాట్ టాపిక్ అయింది. అదంతా గతం అనుకుంటే వర్తమానంలో తమన్నా మరోసారి తనకు మంచి పేరు తెచ్చే పాత్రలో కనిపిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. మం చు విష్ణు తన భారీ పాన్ ఇం డియా చిత్రం కన్నప్పలో తమ న్నా కోసం ఒక స్పెషల్ రోల్ ఇచ్చారనేది గుస గుస. ఈ అప్‌డేట్ ట్విస్ట్ ఊహించలేదు కన్నప్పలో తమన్నా స్పెషల్‌గా కనిపిస్తుందని కాంగా చెబుతున్నారు. నిజానికి భారీ బడ్జెట్ చిత్రం కన్నప్పపై భారీ బజ్ ఉంది. నిర్మాతగా రాజీ అన్నదే లేకుండా నిర్మిస్తున్నారు మంచు విష్ణు. ఈ సినిమాతో ఘనవిజయం అందుకునేందుకు ఏ ఒక్క చిన్న అవకాశాన్ని కూడా వదిలి పెట్టడం లేదు. ముఖ్యంగా పాన్-ఇండియాలో సత్తా చాటాలని కలలుకంటున్నాడు. ఇందులో ప్రతిభావంతురా లైన కథానాయిక తమన్నా ఒక ప్రత్యేక గీతంలో కనిపించే వీలుందని కూడా టాక్ వినిపిస్తోంది. అయితే ట్రైలర్ తరహాలో కేవలం ప్రత్యేక గీతానికే పరిమితమవుతుందా? లేక పాటతో పాటు నటనకు స్కోప్ ఉన్న సీన్స్ లో కనిపిస్తుందా? అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.



# దీపికా తగ్గడానికి తగ్గకపోవడానికి ఛాన్సెస్

పాన్ ఇండియా చిత్రం 'కల్కి 2898' ఎట్టకేలకు రిలీజ్ కి ఫిక్సైన సంగతి తెలిసిందే. జూన్ 27న సినిమా వరల్డ్ వైడ్‌గా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కి ఇంకా నెల రోజులకు పైగా సమయం ఉంది. దీంతో యూనిట్ పెద్ద ఎత్తున ప్రమోషన్ కార్యక్రమాలకు సిద్ధమవుతోంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతున్న సినిమా కావడంతో ప్రచారం కూడా అదే ఎత్తున ప్లాన్ చేస్తున్నారు. వీలైనంత వరకూ సినిమాలో నటించిన వారంతా ప్రచారానికి హాజరయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. బాలీవుడ్ నుంచి అమితాబచ్చన్...కోలీవుడ్ నుంచి కమల్ హాసన్ కూడా వచ్చే అవకాశం ఉంది.

మరి హీరోయిన్ గా నటించిన దీపికా పదుకొణే పరిస్థితి ఏంటి? అంటే ఆమె గర్భం దాల్చడంతో ప్రచారానికి హాజరయ్యే అవకాశం లేదని రెండు..మూడు రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీపిక నెలల గర్భవతి కావడంతో హాజరవ్వడానికి అవకాశాలే లేవని అంతా భావిస్తున్నారు. కానీ తాజాగా అందుతోన్న సమాచారం ప్రకారం దీపిక కేవలం ముంబై వెలుపల మాత్రమే ప్రచారంలో పాల్గొంటుందని ముంబై దాటి వచ్చే అవకాశం లేదని మెజార్టీ వర్గం భావిస్తుంది. హైదరాబాద్..చెన్నై..బెంగుళూరు లో జరిగే ఈవెంట్లకు సంబంధించి దీపిక ప్రచారానికి సంబంధించి కొన్నిరికార్డింగ్లు సిద్ధం చేస్తుందని..ఈవెంట్ లో వాటిని ప్రదర్శిస్తారని వినిపిస్తుంది. మరి నిజంగా అలా జరుగుతుందా? లేక లైవ్ ఈవెంట్లకు హాజరవుతుందా? అన్నది చూడాలి. కరీనా కపూర్... అలియాభట్ లాంటి హీరోయిన్లు తమ సినిమాల్ని గర్భం దాల్చినప్పుడు కూడా ప్రమోట్ చేసారు. హైదరాబాద్ ...చెన్నై లాంటి లైవ్ ఈవెంట్లకు హాజరయ్యారు. అన్ని రకాల జాగ్రత్తలతో వాళ్లు ఆ ఈవెంట్లలో పాల్గొన్నారు. అలియాభట్ అయితే గర్భం దాల్చినా షూటింగ్ లో పాల్గొంది. హాలీవుడ్ సినిమా లో యాక్షన్ సన్నివేశాల కోసం రెండు నెలలు గర్భిణీ అయినా పాల్గొంది. ఆ సమయంలో మెడికల్ ఎమర్జెన్సీ అన్నింటిని చిత్ర యూనిట్ ఏర్పాటు చేసింది. స్పాట్ లో అంబులెన్స్..డాక్టర్లను అందుబాటులో ఉంచారు. షూటింగ్ సమయంలో ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ఆ సన్నివేశాల్ని పూర్తి చేసింది. దీపిక విషయంలో అంత రిస్క్ అవసరం లేదు. కేవలం ఈవెంట్కి హాజరై వెళ్లడమే. ముంబై లో ఫ్లైట్ ఎక్కితే హైదరాబాద్ లో ల్యాండ్ అవుతుంది. అక్కడ నుంచి కారులో హోటల్ కి ... ఈవెంట్ స్పాట్ కి మాత్రమే చేరుకుంటుంది. మరి దీపిక ఆ ఛాన్స్ తీసుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.



# కిమ్స్‌లో గుండెకు అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

### ప్రకాశం జిల్లాలోనే ప్రథమం

### మీడియాతో కిమ్స్ కార్డియాలజి వైద్య బృందం హర్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోకి కిమ్స్ వైద్యశాలలో గుండెకు అరుదైన శస్త్ర చికిత్సను వైద్య బృందం విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం నగరంలోని వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. కార్డియాలజీ విభాగంలో తావి అనే అరుదైన శస్త్ర చికిత్సను చేసినట్లు తెలిపారు. ఈ అరుదైన శస్త్ర చికిత్స హైదరాబాద్, విశాఖపట్నం మెట్రోనగరాలు తర్వాత 3వ నగరం మన ఒంగోలు, కిమ్స్ హాస్పిటల్‌లో చేయడం జరిగిందన్నారు. 67 సంవత్సరాలు వెంకట్రావు అనే వ్యక్తి తీవ్రమైన ఎరోటిక్ స్టెనోసిస్తో బాధపడుతూ కిమ్స్ హాస్పిటల్‌కు వచ్చారు. డా. ఓరుగంటి హారీష్ (కార్డియాలజిస్ట్)ని సంప్రదించారు. సాధారణంగా ఇలాంటి వ్యాధులకు ఓపెన్ హార్ట్ సర్జరీ ఏవిఆర్ అను పెద్ద ఆపరేషన్ చేయవల్సి ఉంటుంది. కాని ఈ పేషెంట్ ఇంతకు ముందు బైపాస్ సర్జరీ జరగడం వల్ల ఏవిఆర్ (బృహద్ధమని కవాట ప్రత్యామ్నాయం) అనే ఆపరేషన్ సాధ్యపడదు. ఒంగోలు కిమ్స్ హాస్పిటల్లో అధునాతన పరికరాలు ఆధునిక పరిజ్ఞానం అందుబాటులో ఉండడము వలన తావి అనే శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు కార్డియాలజీ వైద్య బృందం డా. ఓరుగంటి హారీష్ తెలిపారు. రోగి త్వరగా కోలుకుని 2వ రోజు నుండి ఆరోగ్యంతో మెరుగుపడి డిశ్చార్జ్ అయ్యారన్నారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతం చేసినందుకు డా.ఓరుగంటి హారీష్‌ని కార్డియాలజీ వైద్య విభాగాన్ని కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు అందరూ తమ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డా. ఓరుగంటి హారీష్ మాట్లాడుతూ తావి శస్త్ర చికిత్స చేయడం ద్వారా రోగి పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అవ్వడం మాకెంతో ఆనందంగా ఉందని అని అన్నారు. రోగి కుటుంబం వారు మాట్లాడుతూ డా. హారీష్‌ని ఇతర వైద్య బృందానికి కిమ్స్ హాస్పిటల్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ టి. గిరి మాట్లాడుతూ మెట్రోనగరాలకే పరిమితమైన ఇటువంటి క్లిష్ట సర్జరీలను మన ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు నిర్వహించటం ఎంతో అభినందనీయమన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. టి. శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ చికిత్సలో పాల్గొన్న డా. ఓరుగంటి హారీష్‌ని, కార్డియాలజీ వైద్య బృందాన్ని టెక్నీషియన్లని అభినందించారు. అత్యాధునిక వైద్య సేవలు ప్రకాశం జిల్లా వాసులకి ఎప్పటికపుడూ అందుబాటులోకి తీసుకుని రావడానికి సహకరించిన కిమ్స్ హాస్పిట్ల్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని భాస్కర రావుని ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరి నాయుడుకి మెడికల్ సూపరింటెండెంట్ డా. టి. శ్రీహరి రెడ్డి, జనరల్ మేనేజర్-మార్కెటింగ్ అమర్నాధ్ కృతజ్ఞతలు తెలియజేశారు.





# ఓటింగ్ మిషన్లకు పటిష్ట భద్రత కల్పించాలి

**ప్రతీ రోజు స్ట్రాంగ్ రూములను సందర్శించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పోల్డ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లకు పటిష్టమైన భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిముఖేష్ కుమార్ మీనా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో స్ట్రాంగ్ స్ట్రాంగ్ రూములకు భద్రతా చర్యలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోల్డ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు స్ట్రాంగ్ రూముల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు ప్రతిరోజు సందర్శించాలన్నారు. రాష్ట్రంలో కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాల భద్రత చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద లోపల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఒంగోలు, దర్శి, గిద్దలూరు, కనిగిరి, కొండపి అసెంబ్లీ సెగ్మెంట్స్ ఆర్.ఓలు సుబ్బారెడ్డి, లోకేశ్వరరావు, నాగజ్యోతి, జాన్ ఇర్విన్, కుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో అత్యధిక పోలింగ్ నమోదుపై అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్:

ఈ నెల 13న జరిగిన సాధారణ, అసెంబ్లీ ఎన్నికలో దేశంలో ఇప్పటి వరకు జరిగిన నాలుగు ఫేజ్ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాలో అత్యధిక శాతం 87శాతం ఓటింగ్ నమోదైనందున జిల్లా కలెక్టర్ అండ్ ఎలక్షన్ ఆఫీసర్‌ని డిస్ట్రిక్ట్ స్వీప్ నోడల్ ఆఫీసర్స్ డాక్టర్ బి.రవి, వియస్ జ్యోతి, సూపరింటెండెంట్ నాగజ్యోతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మారుతీ, స్వీప్ టీం సభ్యులు పాల్గొని తమ అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



బాపట్ల మేజర్‌న్యూస్:వ్యక్తిగత పర్యటన నిమిత్తం చీరాల విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, జిల్లా ఎస్పీ





బాపట్ల, మేజర్‌న్యూస్: మే 17న శుక్రవారం ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల యొక్క భద్రతను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో ఏర్పాటు చేసిన పటిష్టమైన మూడంచెల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. మొదటి అంచెలో కేంద్ర సాయుధ బలగాలు, రెండో అంచెలో ఆర్మ్‌డ్ రిజర్వ్ బలగాలు, మూడో అంచెలో స్థానిక సివిల్ పోలీసులు నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. కళాశాల ప్రవేశ ద్వారం వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది కళాశాల లోపలకి వచ్చు ప్రతి ఒక్కరిని తనిఖీ చేయాలని, వారి గుర్తింపు కార్డులను పరిశీలించిన తర్వాత మాత్రమే లోపలికి అనుమతించాలని, వాహనాలను స్ట్రాంగ్ రూమ్ వైపు అనుమతించరాదని, వాటిని గేటు వద్దనే ఉన్న పార్కింగ్ ప్లేస్‌లో పార్క్ చేసుకునే విధంగా చూసుకోవాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. స్ట్రాంగ్ రూమ్ ల భద్రతలో భాగంగా మూడో అంచెలో విధులు నిర్వహించే స్థానిక సివిల్ పోలీసులు గుర్తిపు కార్డు లేనిదే ఎవ్వరిని అనుమతించరాదని, స్ట్రాంగ్ రూమ్ వద్ద విధులు నిర్వహించే రెవెన్యూ అధికారులు, సిబ్బందికి గుర్తింపు కార్డులను జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థిని అనుమతించవచ్చునని, కానీ స్ట్రాంగ్ రూంల వద్దకు అనుమతించరాదని తెలిపారు. రెండో అంచెలో విధులు నిర్వహించే ఆర్మ్‌డ్ రిజర్వ్ బలగాలు స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించడానికి వెళ్ళే ఆర్.ఓలు, ఇతర అధికారుల యొక్క వివరాలను, సమయం నమోదు చేసుకొని పంపాలని ఎస్పీ గారు సూచించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టంగా ఏర్పాటుచేసిన మూడంచెల భద్రతలో విధులు నిర్వహించే సాయుధ బలగాలు, ఆర్మ్‌డ్ రిజర్వ్ సివిల్, పోలీస్ బలగాలు 24 గంటలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన రిజిష్టరులో జిల్లా కలెక్టర్, ఎస్పీ లు సంతకం చేసి జిల్లా లోని అన్ని నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములను పరిశీలించారు.

కౌంటింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీ, బ్యారికేడ్ల ఏర్పాటు తదితర పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఇతర పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.